<u>పత్రిక ప్రకటన</u>

2025-26 సంవత్సరానికి సంబందించి విభిన్న ప్రతిభావంతుల (దివ్యాంగులు) కొరకు గ్రూప్-4 సర్వీసులో కేటాయించబడి భర్తీ కాకుండా ఖాళీగా ఉన్న **జూనియర్ అసిస్టెంట్ -4**, **జూనియర్ అసిస్టెంట్-టైపిస్ట్-డి.ఈ.ఓ-1**, మరియు టెక్నికల్ విభాగము నందు **లైబ్రేరియన్ గ్రేడ్ - III-1** మరియు నాల్గవ తరగతి శ్రేణి నందు **ఆఫీస్ సబార్డినేట్ -9 అటెండర్ -1 ధోబి/వాషర్ మాన్/ఉమెన్-1, కుక్-4 , కాపలాదారు-3, పి.హెచ్ వర్కర్-5 మరియు కామాటి-1**, మొదలగు **30** పోస్టుల భర్తీ కొరకు విడివిడిగా ధరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ అవకాశాన్ని జిల్లాల విభజనకు ముందు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కు (**Erstwhile SPSR Nellore District**) చెందిన అర్హులైన విబిన్న ప్రతిభావంతులు వినియోగించుకోవచ్చును. ఈ బ్యాక్ లాగ్ ఉద్యోగాలకు సంబంధించి ధరఖాస్తు చేయు విదానము మరియు నోటిఫికేషన్ మరియు దాని సూచనలు **https://spsnellore.ap.gov.in** అను జిల్లా వెబ్ సైట్ లో **Recruitment/Notices** అను టాబ్ లో అప్లికేషన్ ఫారం తో పాటు పొందుపరచబడియున్నది, కావున అభ్యర్ధులు మొదటి తేదీ : **26-03-2026 మరియు చివరి తేదీ:15-04-2026** సాయంత్రం 05:00 గంటల లోగా ధరఖాస్తు ను పూరించి తగు పత్రములు జతపరిచి ఆ యొక్క ధరఖాస్తు ప్రతిని అదే తేదీ లోపల నెల్లూరు నగరం, కొండయపాలెం రోడ్, వనంతోపు లో గల విబిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయములో సమర్పించాలని ఏదైనా సందేహ నివృత్తి కొరకు కార్యాలయ ఫోన్ నెంబర్ **0861-2329581** ను పని వేళలలో మరియు పని దినములలో సంప్రదించగలరని తెలియజేయడమైనది

For ఏ.మహమ్మద్ రియాజ్
**జిల్లా కలెక్టర్ వారి తరుపున** 29/3/26

కలెక్టరు వారి కార్యాలయము శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఉమ్మడి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లోని వివిద శాఖలలో విభిన్న ప్రతిభావంతులకు ( దివ్యాంగులకు )

కేటాయించబడిన వివిద ఉద్యోగాల నియమకపు ప్రకటన 2025–26

**నోటిఫికేషన్**

**ఆర్సీ.సంఖ్య:ఎ/యస్.ఆర్.డి/2025-26** **తేది: -03 -2026**

2025-26 సంవత్సరానికి విభిన్న ప్రతిభావంతులు (దివ్యాంగులు) కొరకు **గ్రూప్-4 సర్వీసులో** కేటాయించబడి భర్తీ కాకుండా ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్-టైపిస్ట్-డి.ఈ.ఓ, **టెక్నికల్ విభాగంలో** లైబ్రరి అసిస్టెంట్ గ్రేడ్ –III మరియు **నాల్గవ తరగతి సర్వీసు** నందు అటెండర్, ఆఫీసు సబార్డినేటు, కాపలాదారు, పి. హెచ్ వర్కర్, కామాటి, కుక్ మరియు ధోబి/ వాషర్ మాన్/ఉమెన్, మొదలయిన ఉద్యోగముల నిల్వ ఖాళీల భర్తీ కొరకు విడివిడిగా ధరఖాస్తులు ఆహ్వానించడమైనది.

**జిల్లా లోని ఖాళీల వివరములు:-**

| వ.సంఖ్య | కేడర్ | ఇప్పటి వరకు అందిన బ్యాక్ లాగ్ ఖాళీల వివరములు | | | | మొత్తము ఖాళీలు | విద్యార్హతలు |
|---|---|---|---|---|---|---|---|
| | | వి.హెచ్ | హెచ్. హెచ్ | ఓ. హెచ్ | మేధో వైకల్యం/ మానసిక అనారోగ్యం/ బహుళ వైకల్యం/ నిర్దిష్ట అభ్యాస వైకల్యం/ఆటిజం | | |
| | | జనరల్ | జనరల్ | జనరల్ | జనరల్ | | |
| **గ్రూప్-4 సర్వీసు క్యాటగిరి** | | | | | | | |
| 1. | జూనియర్ అసిస్టెంట్ | -- | 1 | 2 | 1 | 4 | భారతదేశ ప్రభుత్వముచే గుర్తించబడిన ఏదైనా విశ్వ విద్యాలయము నుండి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండవలెను మరియు కంప్యూటర్ ఆటోమేషన్ నందు పరిజ్ఞానము కలిగి ఉండాలి |
| 2. | జూనియర్ అసిస్టెంట్-టైపిస్ట్-డి.ఈ.ఓ | 1 | -- | -- | -- | 1 | |
| మొత్తం ఖాళీలు | | | | | | 5 | |
| **టెక్నికల్ సర్వీసు క్యాటగిరి** | | | | | | | |
| 1. | లైబ్రరి అసిస్టెంట్ గ్రేడ్-III | | 1 | | | 1 | ఇంటర్మీడియట్ విద్యార్హత తో పాటు సర్టిఫికేట్ ఇన్ లైబ్రరి సైన్సెస్ కోర్స్ ఉత్తీర్ణులు అయివుండాలి (లేదా) ఏదైనా డిగ్రీ విద్యార్హత తో పాటు బ్యాచిలర్ ఇన్ లైబ్రరి సైన్సెస్ కోర్స్ ఉత్తీర్ణులు అయివుండాలి |
| మొత్తం ఖాళీలు | | | | | | 1 | |

| నాల్గవ తరగతి సర్వీసు | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| వ.సంఖ్య | పోస్టు కేడర్ | ఇప్పటి వరకు అందిన బ్యాక్ లాగ్ ఖాళీల వివరములు | | | మేధో వైకల్యం/ మానసిక అనారోగ్యం/ బహుళ వైకల్యం/ నిర్దిష్ట అభ్యాస వైకల్యం/ఆటిజం | మొత్తము ఖాళీలు | విద్యార్హతలు |
| | | వి.హెచ్ | హెచ్. హెచ్ | ఓ. హెచ్ | | | |
| | | జనరల్ | జనరల్ | జనరల్ | జనరల్ | | |
| 1 | ఆఫీసు సబార్డినేట్ | 2 | 2 | 2 | 3 | 9 | 7వ తరగతి ఉత్తీర్ణులై అయివుండాలి |
| 2 | అటెండర్ | -- | -- | -- | 1 | 1 | 7వ తరగతి ఉత్తీర్ణులై అయివుండాలి |
| 3. | ధోబి/ వాషర్ మాన్/ ఉమెన్ | 1 | -- | -- | -- | 1 | 7వ తరగతి ఉత్తీర్ణులై అయివుండాలి |
| 4. | కుక్ | 1 | 1 | 2 | -- | 4 | 5వ తరగతి ఉత్తీర్ణులై అయివుండాలి మరియు చదవటం రాయడం తెలిసిఉండాలి |
| 5. | కాపలాదారు | -- | 2 | -- | 1 | 3 | 5వ తరగతి ఉత్తీర్ణులై అయివుండాలి |
| 6. | పి.హెచ్ . వర్కర్ | 1 | 2 | 1 | 1 | 5 | 5వ తరగతి ఉత్తీర్ణులై అయివుండాలి,. |
| 7. | కామాటి | -- | -- | -- | 1 | 1 | 5వ తరగతి ఉత్తీర్ణులై అయివుండాలి, |
| | మొత్తం | 5 | 7 | 5 | 7 | 24 | |

<u>అభ్యర్థులు గమనించ వలసిన ముఖ్యమైన సూచనలు:-</u>

| | |
|---|---|
| 1. | ధరఖాస్తు చేసే నాటికి అభ్యర్థి కనీస వయస్సు తేది:-01.07.2026 నాటికి 18+ సంవత్సరములు నిండి ఉండవలెను, అలాగే గరిష్ట వయసు 52 (42+10) సంవత్సరములు దాటి ఉండరాదు. |
| 2. | దృష్టి లోపం, శారీరక (చలన), మేధో వైకల్యం/ మానసిక అనారోగ్యం/ బహుళ వైకల్యం/ నిర్దిష్ట అభ్యాస వైకల్యం/ఆటిజం గల దివ్యాంగులైతే కనీస వైకల్యం 40 శాతం మరియు బధిర మూగ, చెవుడు దివ్యాంగుల లో దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం రెండు చెవులలో స్పీచ్ ఫ్రీక్వెన్సీ 70 db వినికిడి లోపం ఉన్న వ్యక్తులు మరియు వినికిడి కష్టము అనగా రెండు చెవులలో 60 db నుండి 70 db వినికిడి లోపం వున్న వ్యక్తులు. |
| 3. | జిల్లా వెబ్ సైట్ <u>https://spsnellore.ap.gov.in/recruitment/notices</u> అను ట్యాబ్ నందు ధరఖాస్తు ఫారం ను పొందవచ్చు, అన్ని కాలమ్స్ పూరించి సంబంధిత ధృవీకరణ పత్రాలు జత పరచి ఆ యొక్క దరఖాస్తు ను, సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయానికి అభ్యర్థి నిర్ణీత సమయములో అందజేయవలెను. ధరఖాస్తుతో పాటు <u>1. రీ-వెరిఫికేషన్ సదరం వైద్య ధ్రువీకరణ పత్రము అది లేని యెడల ప్రస్తుతము ఉన్న సదరం వైద్య దృవీకరణ పత్రము 2. విద్యార్హత ధ్రువీకరణ పత్రములు 3. ఎంప్లాయమెంట్ కార్డు 4. 4వ తరగతి నుండి 10 వ తరగతి వరకు స్టడీ సర్టిఫికేట్ 5. స్థిర నివాస ధ్రువీకరణ పత్రములు 6. పాస్ పోర్ట్ సైజు ఫోటో మరియు 2 ఎన్వలప్ కవర్లు మొదలగు వాటి ప్రతులను గెజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి</u> పూర్తి చేసిన ధరఖాస్తును, <u>తేది: 15-04-2026 సాయంత్రం 05.00</u> గంటల లోగా స్వయంగా కాని (లేదా ) ప్రతినిధి ద్వారా (లేదా), పోస్టల్ ద్వారా కాని ధరఖాస్తును సమర్పించగలరు. పోస్టల్ వారి జాప్యముకు ఈ కార్యాలయము బాద్యత వహించదు. |

| | |
|---|---|
| 4. | <u>గ్రూప్-IV ఉద్యోగాల నియామక ప్రక్రియ విధానం</u>:- G.O.Ms.No.74 G.A. (Ser-A) Dept. dated: 14.02.2007 అనిసరించి డిగ్రీ లోని మార్కులు ఆధారముగా మెరిట్ నిర్ణయించబడును మరియు మెరిట్ లిస్టు లోని ప్రదమ స్థానం లో వున్న అభ్యర్దులకు యస్.ఐ.సి. నెల్లూరు వారి ద్వారా టెస్ట్ నిర్వహించబడును, వారికి కంప్యూటర్ నందు ప్రావీణ్యం లేనట్లయితే మెరిట్ లిస్టు లోని తదుపరి అభ్యర్ధికి అవకాశం ఇవ్వబడుతుంది. ఆయా పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి మెరిట్ ప్రకారం జూనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్-టైపిస్ట్- డి.ఈ.ఓ మొదలగు పోస్టులకు నియామకాలు జరుగుతాయి. |
| 5. | <u>టెక్నికల్ పోస్టులు ఉద్యోగాల నియామక ప్రక్రియ విధానం</u>:- అకాడమిక్ విద్యార్హత లోని మార్కుల ఆధారముగా మరియు టెక్నికల్ విద్యార్హతను ప్రమాణికముగ పరిగణనలోకి తీసికొని మాత్రమే నియామకాలు జరుగుతాయి. |
| 6. | <u>క్లాస్-IV ఉద్యోగాల నియామక ప్రక్రియ విధానం</u>:- జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలు మెరకు ఎంపిక ప్రక్రియలో భాగముగా, అభ్యర్ధుల వయస్సు: 20 మార్కులు, వికలాంగత్వ శాతం: 20 మార్కులు, ఎంప్లాయిమెంట్ సీనియారిటీ: 10 మార్కులు చొప్పున వెయిట్ ఏజ్ ఇవ్వ బడును, పై మూడింటి మొత్తం 50 మార్కులకు గాను మెరిట్ కనబరిచిన అభ్యర్ధికి నియామకాలు చేయబడుతాయి. కనీస విద్యార్హత ను ప్రామాణికముగా మాత్రమే పరిగణించబడును. |
| 7. | కనీస విద్యార్హత /సాంకేతిక విద్యార్హతలకు సంబందించి ఉత్తీర్ణత మార్కుల దృవీకరణ పత్రములు తప్పని సరిగా జతపరచవలెను, అట్లు జత చేయని ధరఖాస్తును తిరస్కరించబడును. |
| 8. | అభ్యర్ధుల స్థానికతకు సంబందించి 4 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదివిన జిల్లాను స్థానిక జిల్లా గా పరిగణించబడును. మరియు ప్రత్యేక పాఠశాల లలో చదివిన అంధ మరియు బదిర అభ్యర్ధుల స్థానికతకు సంబందించి వారి తల్లిదండ్రుల స్థిర నివాసము (దృవీకరణ పత్రం ద్వారా )అభ్యర్ధుల యొక్క స్థానిక జిల్లా పరిగణించబడును. ఒక వేల పాఠశాల లో చదవని పక్షములో ఆ ఏడు సమవత్సరాల కాలానికి సంబందించి సంబందిత తహశీల్దారు ద్వార పొందిన దృవీకరణ పత్రము జత చేయాలి. |
| 9. | ప్రభుత్వము నియమించిన రాష్ట్ర స్థాయి అప్పిలేటు ట్రిబ్యునల్/మెడికల్ బోర్డు వారు దృవీకరించిన వైకల్య శాతమును మాత్రమే పరిగణనలోనికి తీసుకొని నియామకాలు చేయబడును. |
| 10 | ఒక అభ్యర్ధి ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు ధరఖాస్తు చేయదలచినచో ప్రతి పోస్టునకు విడి విడి గా ధరఖాస్తు చేయవలెను. |
| 11. | ఏ పోస్ట్ నకు ఎంపికైన అభ్యర్ధి అయిన అట్టి ఉద్యోగమునకు సంబంధించిన విధులు తానే ఖచ్చితముగా నిర్వర్తించవలసి ఉంటుంది. విధి నిర్వహణలో వైకల్యం కారణము చూపి విధులు నిర్వహించలేను అనరాదు. ఎంపిక ప్రక్రియ రోజే అభ్యర్ధి అట్టి దృవీకరణ పత్రము కమిటీ వారికి అందచేయాలి. |
| 12. | ఏ కారణం చేతనైన ప్రకటించిన అభ్యర్ధి తిరస్కరణకు గురైతే మెరిట్ లిస్టులోని తర్వాత అభ్యర్ధిని పరిగణలోకి తీసుకోబడుతుంది. |
| 13. | అర్హత లేని మరియు అసంపూర్తి ధరఖాస్తులపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరములు చేయబడవు. |
| 14. | ఈ ప్రకటనలోని ఉద్యోగాల సంఖ్య తగ్గవచ్చు లేదా పెరగవచ్చు మరియు మార్పులు చేర్పులు లేదా ప్రకటనను పూర్తిగా రద్దు పరచే అధికారము జిల్లా కలెక్టర్ వారికి మాత్రమే కలదు. శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా కు చెందిన అభ్యర్ధులు మాత్రమే దరఖాస్తుకు చేసుకోనటకు అర్హులు. |
| 15. | అభ్యర్ధులు సమర్పించిన సర్టిఫికేట్ లు ఏ కారణం చేతనైన నకిలీ సర్టిఫికేట్ అని గుర్తించినచొ వారి పై చట్టరీత్యా క్రిమినల్ చర్యలు తీసుకొనబడును. |
| 16. | పూర్తి సమాచారము అవసరమైన చో కార్యాలయపు ఫోన్ నెంబర్ : 0861-2329581 ను పని వేళలో 10.A.M నుండి 5.P.M. మరియు పని దినములలో మాత్రమే సంప్రదించవచ్చు. |
| 17. | పూర్తి ప్రకటన, నిబంధనలు క్షుణ్ణంగా చదివి, జత చేయు పత్రాలు, దరఖాస్తుకు ఫారముకి జత చేసి ధరఖాస్తు ఫారమును ప్రకటన వెలువడిన తేది నుండి నిర్ణీత గడువు లోపల, వనంతోపు, కొండాయపాలెం రోడ్ లో గల, సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయో వృద్ధులుసంక్షేమ శాఖ కార్యాలయానికి సమర్పించ వలెయును. దరఖాస్తు ఫారము, ప్రకటన పూర్తి వివరములు జత చేయు పత్రములు కొరకు వెబ్ సైట్ <u>https://spsnellore.ap.gov.in/ recruitment/notices/</u> ను సందర్శించ గలరు. |

జిల్లా కలెక్టర్

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా